రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

తాండూర్/మందమర్రి రూరల్/వాంకిడి, జూలై 22 : రైతు బీమాకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని తాండూర్, మందమర్రి, వాంకిడి మండ లాల వ్యవసాయ శాఖ అధికారులు గాదర్ల కిరణ్మయి, ముత్యం తిరుపతి, మిలింద్ సూచించారు. జూన్ 28 వరకు కొత్తగా పట్టాపాస్ బుక్ వచ్చిన రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, 18 నుంచి 59 ఏండ్లలోపు వారు అర్హులని తెలిపారు. దరఖాస్తు ఫారంతో పాటు, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్‌లతో ఆగస్టు 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్పులు చేర్పులు ఉంటే జూలై 30వ తేదీలోగా సవరణ చేసుకోవచ్చని తెలిపారు.

దరఖాస్తుల స్వీకరణ

పెంచికల్‌పేట్, జూలై 22 : మండలంలోని కొండపల్లి గ్రామంలో ఏఈవో శ్రీవిద్య రైతుల నుంచి రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు. రైతులు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

మహాసభల పోస్టర్ విడుదల చేస్తున్న సేవాలాల్ సేన నాయకులు

రెబ్బెన, జూలై 22 : సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుగులోత్ రవి నాయక్, జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రూప్లానాయక్ పిలుపునిచ్చారు. గోలేటి గ్రామంలో సోమవారం సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జర్పుల తిరుపతి, రాథోడ్ రోహిదాస్, రాథోడ్ రమేశ్, అజ్మీరా సురేశ్, మూడు సంజీవ్, సుబ్బారావు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవాగు వద్ద బారికేడ్ల ఏర్పాటు

పెద్దవాగు నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో

కెరమెరి, జూలై 22 : కరంజీవాడ, లక్మాపూర్ పెద్దవాగు వద్ద అధికారులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. సోమవారం ఆ ప్రాంతంలోని వాగు నీటి ప్రవాహాన్ని తహసీల్దార్ దత్తు ప్రసాదరావు, ఎంపీడీవో మహ్మద్ అష్జద్‌పాషా పరిశీలించారు. 24 గంటల పాటు భారీ వర్ష సూచనలు ఉన్నందున్న ప్రజలు రాకపోకలు జరిపేందుకు సాహసం చేయవద్దని వారు సూచించారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

హాజీపూర్, జూలై 22 : ట్రాఫిక్ నియమాలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేశ్ హెచ్చరించారు. మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు రోడ్డులో సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా, సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న యువకులను పట్టుకున్నారు. వారితో ప్లకార్డులను పట్టించి, వాహనదారులకు హెల్మెట్ వినియోగం, పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మంచిర్యాల అర్బన్, జూలై 22 : ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని మంచిర్యాల ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ సూచించారు. జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి చౌరస్తాలో గల ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్, మారిన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

నస్పూర్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

ఆసిఫాబాద్‌లో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ..

నస్పూర్, జూలై 22 : ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుంచి అందించిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం అదనపు కలెక్టర్ మోతీలాల్, ఆర్డీవో హరికృష్ణతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా నస్పూర్, చెన్నూర్, బెల్లంపల్లి, భీమారం, మంచిర్యాల, తాండూర్ తదితర ప్రాంతాల నుంచి ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

కుమ్రం భీం ఆసిఫాబాద్‌లో..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 22 : ప్రజావాణిలో ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వరరావుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారులు అందించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లి, జూలై 22 : వేమనపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఒక్క అర్జీ కూడా రాలేదు. అన్ని శాఖల అధికారులు హాజరుకాకపోవడంతో ప్రజావాణిపై ప్రజలు ఆసక్తి చూపడం లేదు.

త్వరితగతిన పరిష్కరించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 22 : ప్రజావాణి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, వివిధ మండలాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు అర్జీలను సమర్పించారు. తక్షణమే సంబంధిత సీఐ, ఎస్ఐలతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు

బీసీలకు ఇచ్చిన హామీ అమలు చేయాలి

కాగజ్‌నగర్, జూలై 22 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని బీజేపీ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఓబీసీ మోర్చా పిలుపు మేరకు కాగజ్‌నగర్ తహసీల్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా సీఎం కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలలకే కుల గణన చేపట్టి, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు పెంచుతామని చెప్పి ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు కొంగ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు సిందం శ్రీనివాస్, వెంకటేశ్ పాల్గొన్నారు.



కాగజ్‌నగర్ : మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్

దహెగాం, జూలై 22 : బీజేపీ మండలాధ్యక్షుడు, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ లలితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కార్యదర్శి సామెర మల్లేశ్, మండలాధ్యక్షుడు చప్పిడి సంజీవ్, నాయకులు తోట చంద్, పడాల సురేశ్, పుప్పాల లక్ష్మీనారాయణ, దబ్బిట సత్యనారాయణ, విజయ్, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, జూలై 22 : బీసీలకు న్యాయం చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు తహసీల్దార్ రాఘవేంద్రరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గుండ ప్రభాకర్, రమేశ్, గంగన్న పాల్గొన్నారు.

పెంచికల్ పేట్, జూలై 22 : బీజేపీ మండలాధ్యక్షుడు పాలె సంతోష్ నాయకులతో తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు భుజంగరావు, పార్టీ నాయకులు వెంకన్న, శ్రీకాంత్, శోభన్ పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, జూలై 22 : చింతలమానేపల్లి తహసీల్ కార్యాలయంలో ఓబీసీ మండల కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం వినతి పత్రం అందజేవారు. పార్టీ మండలాధ్యక్షుడు తిరుపతి గౌడ్, నాయకులు ఎల్ముల మల్లయ్య, పురుషోత్తం చారి, కుకాడ్ కార్ రమేశ్, నాగపురి మోహన, భద్రేశ్వర్, భీమేశ్, శ్రీధర్, రామన్న, శంకర్, డోకె మల్లేశ్ పాల్గొన్నారు.

తిర్యాణి, జూలై 22 : ఓబీసీ కమిటీ అధ్యక్షుడు గాయెంగి తిరుపతి, బీజేపీ మండలాధ్యక్షుడు పులి వెంకటేశ్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి తహసీల్దార్ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గెడం సుభాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తొడసం భాస్కర్, నాయకులు రంగు అరుణ్ కుమార్ గౌడ్, కోట్నాక ప్రవీణ్ కుమార్, భారి క్రావ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ బ్రిడ్జిలో నీటిని తొలగించాలి

కాగజ్‌నగర్, జూలై 22 : కాగజ్‌నగర్ పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జిలో నిలిచిన నీటిని వెంటనే తొలగించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందించారు. కొద్దిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో రైల్వే బ్రిడ్జి నీట మునిగిందని పేర్కొన్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్యాంరావు, మోయిన్, రాజ్‌కుమార్, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

పారుపల్లి సమీపంలో చిత్తడిగా రోడ్డు

బురదలోనే నిలిచిపోయిన 108 వాహనం

108 వాహనం.. పారుపల్లికే పరిమితం

కోటపల్లి, జూలై 22 : 108 అంబులెన్స్ సేవలు.. మండలంలోని పారుపల్లి వరకే పరిమితమయ్యాయి. అత్యవసర సేవల కోసం వచ్చిన వాహనం బురదలో ఇరుక్కుపోయింది. వివరాల్లోకి వెళితే.. పారుపల్లి–లింగన్నపేట మధ్య కల్వర్టు నిర్మించగా, ఇరువైపులా రోడ్డు నిర్మించకుండా మట్టి పోశారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు చిత్తడిగా మారింది. సోమవారం ఓ మహిళకు పురిటి నొప్పులు రావడం, మరో రెండు ఇతర అత్యవసర సేవల కోసం 108కు సమాచారం వచ్చింది. సిబ్బంది అంబులెన్స్‌తో రాగా,

- బురద రోడ్డుతో నిలిచిన సేవలు

కల్వర్టు వద్ద బురదలో కూరుకుపోయింది. లింగన్న పేట, ఎదుల్లబంధం, పుల్లగామ, రొయ్యలపల్లి, ఆలుగామ, సిర్సా, ఆలుగామ, జనగామ, నందరాంపల్లి, సూపాక, వెంచపల్లి గ్రామాలకు 108 సేవలు నిలిచిపోయాయి. ఈ గ్రామాల బాధితులు ప్రైవేటు వాహనాల్లో పారుపల్లి సమీపంలోని కల్వర్టు వద్దకు వస్తుండగా, అక్కడి నుంచి 108 సిబ్బంది అంబులెన్స్‌లో దవాఖానలకు తరలిస్తున్నారు.

అక్టోబర్‌కల్లా అడ ప్రాజెక్టుకు మరమ్మతులు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 22 : అక్టోబర్‌కల్లా అడ (కుమ్రం భీం) ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే తెలిపారు. నాలుగు రోజులుగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో సోమవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి ప్రాజెక్టు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ప్రాజెక్టు నుంచి కాలువలు పూర్తయిన వరకు నీరు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు వద్ద పరిస్థితి సమీక్షించేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముంపు ప్రాంతాల ప్రజల సంరక్షణార్థం కలెక్టరేట్‌లో ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్లు 6304686505, 08733 279033 ను ఏర్పాటు చేశామన్నారు. ఇరిగేషన్ ఈఈ గుణవంతరావ్, డీఈ దామోదర్, తహసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

చదువుకొని ఉన్నతస్థానాలకు చేరుకోవాలి

జైపూర్, జూలై 22 : విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ సూచించారు. మండలకేంద్రంలోని కేజీబీవీలో సోమవారం బాలికలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులకూ వివరించాలని సూచించారు. ఒత్తిడిని జయించి, ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఫణి బాల, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, జూలై 22 : స్థానిక గాయత్రి విద్యాలయంలో విద్యార్థులకు సీఐ సాధిక్‌పాషా ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షీ టీం, గంజాయి నివారణపై అవగాహన కల్పించింది. ఎస్ఐ నరేశ్, కరస్పాండెంట్ దేవాజి, ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, గురువులు, పోలీసు సిబ్బంది, పోలీస్ కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

నష్ట నివారణ చర్యలు చేపట్టాలి

జైపూర్, జూలై 22 : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో నష్టనివారణ చర్యలు చేపట్టాలని ఎంపీడీవో సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఇండ్లు కూలిపోతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. శానిటేషన్ మెటీరియల్ అందుబాటులో ఉంచుకోవాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, ఫాగింగ్ తదితర కార్యక్రమాలు చేయించాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో బాపు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కళాజాత బృందంతో అవగాహన

లక్షెట్టిపేట, జూలై 22 : ప్రభుత్వ పథకాలు, పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ ఆదేశాల మేరకు లక్షెట్టిపేట మండలం ఎల్లారంలో సోమవారం కళాజాత బృందంతో అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జాగ్రత్తలు, శుభ్రతపై పూర్తి సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు లావుడ్య రమేశ్, ముల్కల్ల మురళి, బీర్పూర్ శ్రీనివాస్, కిష్టయ్య, కృష్ణ, రవీందర్, సత్యనారాయణ, నాగలక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై కలెక్టర్‌కు వినతి

హాజీపూర్, జూలై 22 : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ నాన్ గెజిటెడ్ (టీఎన్జీవో) ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో హౌసింగ్ సొసైటీ సభ్యులు మంచిరాయల కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలిసి విన్నవించారు. అందుకు స్పందించిన కలెక్టర్.. న్యాయబద్ధంగా ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారని గడియారం శ్రీహరి తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి హాబీబ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఎంపీవోల బాధ్యతల స్వీకరణ

దండేపల్లి, జూలై 22 : దండేపల్లి ఎంపీవోగా విజయ్‌ప్రసాద్ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ లక్షెట్టిపేట మండలానికి బదిలీపై వెళ్లారు. విజయ్‌ప్రసాద్ భీమిని మండలం నుంచి ఇక్కడికి వచ్చారు. కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కాసిపేట ఎంపీవోగా సర్దార్ అలీ..

కాసిపేట, జూలై 22 : కాసిపేట మండల పంచాయతీ అధికారిగా షేక్ సర్దార్ అలీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన మందమర్రి నుంచి ఇక్కడికి రాగా, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్‌కు జాయినింగ్ రిపోర్ట్ అందించారు.

ప్రజాకవి దాశరథి శతజయంతి వేడుకలు

జైపూర్, జూలై 22 : మండలంలోని ఇందారం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రజాకవి దాశరథి శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడారు. సామాజిక అసమానతలపై రచనలు చేసి, ప్రజల్లో చైతన్యం కోసం కృషి చేసిన గొప్ప రచయిత దాశరథి అని కొనియాడారు. అనంతరం ఇటీవల మృతిచెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు మిట్టపల్లి రమేశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే రమాదేవి, ఎం రమేశ్, రమేశ్‌బాబు, సత్తిరెడ్డి, సహదేవ్, సంధ్యారాణి, రవీందర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కాసిపేట, జూలై 22 : ఆదివాసీ గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని ఆదివాసీ సేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపీడీవో సత్యనారాయణ సింగ్‌కు సోమవారం ఆదివాసీ సేన ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. మండలంలోని అన్ని ఆదివాసీ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పోస్టులను కేటాయించాలన్నారు. పాత తిరుమలాపూర్‌లో ఐటీడీఏ స్కూల్ భవనం నిర్మించాలని, గత్రావ్‌పల్లిలో అసంపూర్తిగా ఉన్న సబ్ హెచ్‌సీని వెంటనే ప్రారంభించాలని, గురుకుల పాఠశాలను బెల్లంపల్లిలో కాకుండా ఇక్కడే కొనసాగించాలని, రైతు రుణమాఫీపై ఆదివాసీ గ్రామాల్లో సర్వే నిర్వహించి, అర్హులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన అధ్యక్షుడు మడావి వెంకటేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్, ఉపాధ్యక్షుడు సిడాం శంకర్, ప్రధాన కార్యదర్శి సిడాం గణపతి, కోవ ధర్మారావు, సిడాం రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్ ప్రజావేదిక

భీమారం, జూలై 22 : ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సోమవారం 2023–24కు సంబంధించి ఆర్డివో కిషన్ రావు సోషల్ ఆడిట్ ప్రజావేదిక నిర్వహించారు. 11 గ్రామ పంచాయతీలకు గాను రూ.11,279 రికవరీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాథోడ్, ఎంపీవో శ్రీపతి బాపురావు, ఏపీవో జీనత్, సోషల్ ఆడిట్, ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్ల సీజ్

చెన్నూర్ టౌన్, జూలై 22 : చెన్నూర్ పట్టణంలోని రెండు ఇండ్లలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.60 వేల విలువ గల నిషేధిత గుట్కా ప్యాకెట్లను సోమవారం సీజ్ చేసినట్లు సీఐ రవీందర్ తెలిపారు. స్థానిక కుమ్మరి బొగుడకు చెందిన మూత శ్రీనివాస్ (44), కొండమీది మధుకర్ (41) ఇండ్లలో నిల్వ ఉంచిన గుట్కా ప్యాకెట్లను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. నిషేధిత గుట్కా, గంజాయి, గుడుంబా తయారీ, ఇసుక, కలప అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని సీఐ రవీందర్ హెచ్చరించారు.

రెగ్యులర్ చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూలై 22 : విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆ ఉద్యోగుల రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో డీఆర్వో లోకేశ్వర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఎస్ఎస్ఎస్ఏ జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు కొప్పుల మోహన్, జిల్లా అధికార ప్రతినిధి గేడేకార్ సంతోష్ కుమార్, కోశాధికారి నగేశ్, రాజేశ్, దేవేందర్, తిరుపతి, సుభాష్, మహేశ్, సత్యనారాయణ , శ్వేత తదితరులు పాల్గొన్నారు.

సస్పెన్షన్ ఎత్తి వేయాలి

కాసిపేట, జూలై 22 : దండేపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కల్వల శరత్ మాదిగా డిమాండ్ చేశారు. దళిత మహిళ కాబట్టే అనేక ఆరోపణల పేరుతో స్టాఫ్‌తో ఎంఈవో కుమ్మక్కై సస్పెండ్ చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డీఈవో తక్షణమే స్పందించి, సస్పెన్షన్ వేటు ఎత్తివేయించాలని, అలాగే డీఈవోతో విచారణ జరిపించాలని కోరారు. ఎంఈవోతో పాటు, అందుకు పీజీటీలు నాగవర్మ, చైతన్య ప్రవంతి, రాజుపై చర్యలు తీసుకోవాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మందమర్రి రూరల్, జూలై 22 : మండలంలోని ఆదర్శ(మోడల్) పాఠశాలలో హవర్లీ బేసిస్‌లో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఆంగ్ల మధ్యమంలో గణితం బోధించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జయకృష్ణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో కనీసం 50 శాతం మార్కులతో పీజీ గణితం పూర్తి చేసి, బీఈడీ చేసినవారు అర్హులని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్నవారు ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తులను ఆదర్శ(మోడల్) స్కూల్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వేతనం గరిష్ఠంగా నెలకు రూ.18,200 ఉంటుందని తెలిపారు.

ఎన్‌హెచ్ఎం అధ్యక్షుడిగా ఉపేందర్

రెబ్బెన, జూలై 22: జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్ఎం) ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడిగా గోలేటి గ్రామానికి చెందిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్‌ను ఆసిఫాబాద్‌లో జరిగిన 2వ మహాసభల్లో ఎన్నుకున్నట్లు ఎన్‌హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్‌ఖన్నా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం చేస్తానని అన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

కాసిపేట, జూలై 22 : కాసిపేట మండలం ముత్యంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు మానవ సేవ సమితి ద్వారా ఉపాధ్యాయురాలు టీ జ్యోతి బ్యాగులను అందించారు. హెచ్ఎం వెంకటేశ్వర స్వామి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్పలత, బండ శాంకరి, పల్లె కృష్ణ గోపాల్, మాధవీలత, తిరుపతి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు

నియామకం

కాసిపేట, జూలై 22 : మత్స్యగంధి మల్టీ స్టేట్ ఫిషర్‌మన్ కో–ఆపరేటివ్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాసిపేట మండలం చిన్న ధర్మారం గ్రామానికి చెందిన సూరం సంపత్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని అందించారు. సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు పుల్లబోయిన భీమన్న తనపై ఉన్న నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వైద్య శిబిరం

వాంకిడి, జూలై 22 : వాంకిడి ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో సోమవారం పీహెచ్‌సీ వైద్యుడు వినయ్ ఉప్రే వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు పరీక్షలు చేసి, ఉచితంగా మాత్రలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఈవో రవిదాస్, ఏఎన్ఎం రుక్మిణి, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

పెంచికలపేట్, జూలై 22 : ఏల్లూరు పంచాయతీ పరిధి కోయచిచ్చల గ్రామంలో సోమవారం పేకాట స్థావరంపై దాడులు చేసినట్లు ఎస్ఐ కొమురయ్య తెలిపారు. పక్కా సమాచారం మేరకు ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వారి నుంచి రూ.1910, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బాధితులకు సాయం

పెంచికల్‌పేట్, జూలై 22 : పెంచికల్‌పేట్ మండలం బొంబాయిగూడ జీపీ పరిధిలోని కొత్వాల్‌వాడలో భారీ వర్షాలకు గోగు అంకుబాయి ఇల్లు కూలిపోయింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ కొమురయ్య సోమవారం ఇంటిని పరిశీలించారు. బాధిత కుటుంబానికి రూ.2వేలు, 40 కిలోల బియ్యం, దుప్పట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ సారయ్య, సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్, గుండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన